DATE: 14th April, 2017 PUBLICATION: Eenadu PAGE NO.: 16

ఈనాడు

# టీటీడీ కోసం 10 మె.వా
# విక్రమ్ సోలార్ సౌర విద్యుత్ కేంద్రం

ఈనాడు, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) కోసం ఏర్పాటు చేసిన 10 మెగావాట్ల (మె.వా) సౌర విద్యుత్ ప్రాజెక్టులో విద్యుదుత్పత్తిని విక్రమ్ సోలార్ కంపెనీ ప్రారంభించింది. విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) పథకం కింద ఈపీసీ పద్ధతిలో ఈ ప్రాజెక్టును నిర్మించామని విక్రమ్ సోలార్ ఎండీ, సీఈఓ గణేశ్ ఛౌదరి తెలిపారు. 10 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టు ద్వారా టీటీడీ పర్యావరణ అనుకూల విద్యుత్‌ను పొందుతుందన్నారు. విక్రమ్ సోలార్ ఫోటో వోల్టాయిక్ పలకలను తయారు చేయడమే కాక ఈపీసీ సొల్యూషన్లను అందిస్తోంది. తాజా ప్రాజెక్టుతో భారత్‌లో కంపెనీ సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం 305 మెగావాట్లకు చేరుతుంది. సౌర విద్యుత్ కేంద్రం వల్ల టీటీడీకి విద్యుత్ బిల్లుల రూపంలో చెల్లిస్తున్న రూ.4.5 కోట్లు ఆదా అవుతుంది.

EDITION Andhra Pradesh
MEDIA Print
LANGUAGE Telugu